A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


సంచిక :01 సంపుటి : 82 బుధవారం సెప్టెంబర్ 27- 2023 పేజీలు 4. వేల :4 /

# ఎన్నికలకు సిద్ధమవుతున్న సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 26: వైఎస్ఆర్సిపి అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి మరో రెండు కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు ఎమ్మెల్యేలు నియోజవర్గ ఇన్చార్జిలు మరియు ఎమ్మెల్సీ లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. సుమారు మూడు నెలల తర్వాత జరిగిన సమావేశంలో ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా నెలకొన్న తాజా పరిస్థితులు,ఇతర అంశాలపై చర్చించారు. ఎన్నికలకు వచ్చే ఆరు నెలలు ఎలా పనిచేయాలనే దానిపై నేతలకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే ఆరు నెలలు కీలకమని చెప్పారు. ఇప్పటివరకూ చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తయితే.. ఇకపై చేసే కార్యక్రమాలు మరొక ఎత్తన్నారు. ఇక మనం గేర్ మార్చాల్సిన అవసరం వచ్చిందని సీఎం జగన్ నేతలతో అన్నారు. 175 కి 175%ా%. వైనాట్ అన్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులున్నాయి కాబట్టే ఒంటిరిగా పోటీకి రాక ప్రతిపక్షపార్టీలు పొత్తులకు వెళు_న్నాయని విమర్శించారు.



## చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా!



ఆంధ్రప్రగతి అమరావతి సెప్టెంబర్ 26:

తెదేపా అధినేత చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. రెండు పిటిషన్లపై విచారణను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఏసీబీ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి వెల్లడించారు.బెయిల్ పిటిషన్‌పై ఇవాళ వాదనలు వినాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరగా.. ఇవాళే వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం కష్టమని జడ్జి అభిప్రాయపడ్డారు. రేపటి నుంచి తాను సెలవుపై వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం రెగ్యులర్ కోర్టులో వాదనలు వినిపించాలని జడ్జి సూచించారు. విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ఈరోజు సెలవులో ఉండటంతో ఇన్‌ఛార్జ్‌గా మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి వ్యవహరించారు.

## ఏపీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్రపతిని కోరిన లోకేష్.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ సెప్టెంబర్ 26: రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది మూర్ము ని కలిసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి ఎంపిలు కేశినేని నాని, కనకమేడల రవీంద్ర, గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడు.కక్ష సాధింపు లో భాగంగా అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ని అరెస్ట్ చేసిన తీరు గురించి రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లిన లోకేష్, టిడిపి ఎంపిలు.ఎటువంటి ఆధారాలు లేకపోయినా కేవలం అవినీతి బురద చల్లే లక్ష్యంతో అరెస్ట్ చేశారు అంటూ తమ వద్ద ఉన్న సమాచారాన్ని, ఆధారాలను రాష్ట్రపతి కి అందించిన లోకేష్, టిడిపి ఎంపిలు.





## నారా లోకేష్ పై సిఐడి కేసు.

**-ఇన్నర్ రింగ్రోడ్ కేసులో ఏ14గా లోకేష్.**

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 26: ఏపీలో రాజకీయాలు రోజురోజుకు ఈటెక్కుతున్నాయి. ఇప్పటికి స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ సీఎం చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు. తాజాగా ఆయన కుమారుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఇన్నర్ రింగ్రోడ్ కేసులో సిఐడి అధికారులు నిందితుడిగా చేర్చారు. లోకేష్?ను ఏ14గా పేర్కొంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది. ఈ కేసులో ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు %ూ%1గా, మాజీ మంత్రి నారాయణ %ూ%2గా ఉన్నారు.

## 175 అసెంబ్లీ స్థానాల్లో గెలుపు సాధ్యమే.. - సీఎం జగన్



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 26: అసెంబ్లీ సమావేశాలు రేపటితో అయిపోయిన తర్వాత మనం గేర్ మార్చాల్సిన సమయం కూడా వచ్చిందని సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు ఎమ్మెల్యేలు, నియోజకవర్గం ఇంచార్జులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఇన్నిరోజులు మనం చేసిన ప్రచారం, గడప గడపకూ కార్యక్రమాలు ఒక ఎత్తు. అసెంబ్లీ ముగిశాక చేసే కార్యక్రమాలు, ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరు ఇవన్నీ ఇంకొక ఎత్తు.

ఇన్నిరోజులు మనం బాగా చేశాం కదా, వచ్చే ఆరు నెలలు సరిగా పనిచేయకపోయినా పర్వాలేదు అనే భావన సరికాదు. వచ్చే ఆరునెలలు ఎలా పనిచేశామన్నది చాలా ముఖ్యమైన విషయం. ఇది మనసులో పెట్టుకుని ప్రతి అడుగూ ముందుకు పడాలి. ఇంతకముందు నేను చెప్పాను. 175 కి 175 స్థానాల్లో గెలుపు ఎందుకు సాధ్యం కాదు? వైనాట్ 175. ఇది సాధ్యమే. క్షేత్రస్థాయిలో అందుకు తగ్గ సానుకూల పరిస్థితులు ఉన్నాయి కాబట్టే, ఇది సాధ్యం.

## ప్రధాని నరేంద్ర మోదీ యువతకు ఇచ్చిన సందేశం ఇదే!



గత ముప్పై రోజుల కాలంలో తాను 85 మంది ప్రపంచనేతలను కలిశానని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన జీ20 యూనివర్సిటీ కనెక్ట్ తుది వేడుకను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... గత నెల రోజుల్లో భారత దౌత్యం సరికొత్త శిఖరాలను తాకిందని చెప్పారు. జీ20 సదస్సు సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు 21వ శతాబ్దపు ప్రపంచ దిశను మార్చే శక్తిని కలిగి ఉన్నాయన్నారు. అంతర్జాతీయంగా భిన్న పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఇన్ని దేశాలను ఒకే వేదిక పైకి తీసుకురావడం చిన్న విషయం కాదన్నారు.

దేశ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే స్పష్టమైన, స్థిరమైన పాలన అవసరమన్నారు. చంద్రయాన్ 3 విజయాన్ని ప్రస్తావిస్తూ అగస్ట్ 23 జాతీయ అంతరిక్ష దినోత్సవంగా చరిత్రలో నిలిచిందన్నారు. జీ20 సదస్సు ఢిల్లీ కేంద్రీకృత కార్యక్రమమే అయినప్పటికీ మనం దీనిని దేశవ్యాప్త ఉద్యమంగా మలిచామని చెప్పారు. భారత్ చొరవతో బ్రిక్స్ కూటమిలో ఆరు దేశాలు చేరాయన్నారు. ఢిల్లీ డిక్లరేషన్ పైన ఏకాభిప్రాయం ప్రపంచ హెడ్ లైన్స్‌లో నిలిచిందన్నారు.గత ముప్పై రోజుల్లో పేదలు, ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మధ్యతరగతి వర్గాల సాధికారత కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. పీఎం విశ్వకర్మ, రోజ్ గార్ మేళా, కొత్త పార్లమెంట్ భవన ప్రారంభం, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి వాటిని ప్రస్తావించారు. గొప్పగా ఆలోచించాలని, ఇదే తాను యువతకు ఇచ్చే సందేశమన్నారు. కాగా, విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులను, వివిధ వృత్తుల్లోని యువ నిపుణులను అనుసంధానం చేసేందుకు జీ20 యూనివర్సిటీ కనెక్ట్ తుది వేడుకను ఏర్పాటు చేశారు.

## సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సంస్థ లాభాల్లో ఉద్యోగులకు వాటా ఇవ్వాలని నిర్ణయించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను లాభాల్లో ఉద్యోగులకు 32 శాతం వాటా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంస్థ సాధించిన లాభాల్లో 32 శాతం వాటా చెల్లించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.2,222 కోట్ల రికార్డుస్థాయి లాభాలను ఆర్జించింది. ఇందులో రూ.700 కోట్లకు పైగా లాభాలను కార్మికులకు దసరా ముందస్తుగా చెల్లించనున్నట్లు కేసీఆర్ కొన్నిరోజుల క్రితం చెప్పారు.



## సొసైటీ అక్రమాల పై చర్యలు తీసుకోకపోవడానికి

# డీల్ అధికారపక్షంతోనా..?

# అధికార యంత్రాంగంతోనా..?

- అక్రమాలపై కదలని దస్త్రాలు
- కలెక్టర్ కార్యాలయంలో కెసి చానల్ ఆక్రమణ నివేదిక
- మున్సిపల్ కార్యాలయంలో స్టేడియం నివేదిక
- సొసైటి కమిటీలో కుదిరిన సయోధ్యం
- కొన...సాగుతున్న పోలీసుల దర్యాప్తు
- అన్నదమ్ముల మధ్య అధికార రాజీయత్నం విఫలం

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25: నంద్యాల జిల్లా కేంద్రంలోని పద్మావతినగర్ సొసైటి అక్రమాల అంశం ముందుకు మూడు అడుగులు వెనుకకు ఏడు అడుగులు అన్న చందంగా సా.. గుతుంది. పద్మావతినగర్ అక్రమాలపై భారీ డీల్ కుదిరిందన్న ప్రచారం ఊపందుకుంది. సొసైటి అక్రమాల డీల్ అధికార పక్షంతోనా! అధికార యంత్రాంగంతోనా అన్న చర్చ సాగుతుంది. అక్రమాలపై అధికారుల నివేదిక దస్త్రాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కనిపిస్తున్నాయి. పోలీసుల దర్యాప్తు సా...గుతూనే ఉంది. రెవెన్యూ, మున్సిపల్ నివేదికలు కార్యాలయాలకే పరిమితం అయ్యా యి. కెసి కెనాల్ చానల్ ఆక్రమణ కలెక్టర్ కార్యాలయంలో, ఇండోర్ స్టేడియం నివేదిక మున్సిపల్ కార్యాలయంలో తిష్ట వేశాయి. పద్మావతినగర్ సొసైటి కమిటీలో విభేదాలు చల్లారినట్లు తెలుస్తోంది. సొసైటీ సభ్యుల మధ్య సయోధ్య కుదిరినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అన్నదమ్ముల మధ్య అధికార రాజీ యత్నాలు విఫలమైనట్లు సమాచారం. అధికార యంత్రాంగంపై రాజకీయ ఒత్తిళ్ళతో నివేదికలపై చర్యలు అటకెక్కిన నేపథ్యంలో అందిస్తున్న కథనం..

జిల్లా కేంద్రంలోని పద్మావతినగర్ సొసైటిలో అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. పత్రికల్లో వరుస కథనాలతో అక్రమాలను వెలుగులోకి వచ్చాయి. స్పందించిన అధికార యంత్రాంగం అక్రమాలపై విచారణకు ఆదేశిం చింది. అదే సమయంలో బాధితులు కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం విచారణను చేపట్టింది. పోలీసు లు సొసైటీ అధ్యక్షుడితోపాటు మాజీ అధ్యక్షుడు, మాజీ కార్యదర్శులపై పోలీసులు చీటింగ్ కేసులు నమోదు చేశా రు. అధికార యంత్రాంగం విచారణ చేపట్టి నివేదికలను ఆయా ఉన్నతాధికారులకు సమర్పించారు. ఇదంతా నాణెం కు ఒక వైపు కనిపిస్తుంది. నాణెంకు మరో వైపు నివేదికలు కార్యాలయాలకే పరిమిత మయ్యాయి. పోలీసులు నమోదు చేసిన కేసులు దర్యాప్తు దశలోనే కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో కటకం సోదరుల మధ్య ఆస్తి తగాద పంచాయతీ అధికార పార్టీకి చెందిన ముఖ్యనేత వద్ద విఫలమైంది. సొసైటీలో అక్రమాలు వెలుగు చూసినా చర్యలు తీసుకునేందుకు అధికార



పార్టీ ఒత్తిళ్ళతో అధికార యంత్రాంగం కాళ్ళకు బంధాలు పడ్డట్టుగా తెలుస్తోంది. అధికార యంత్రాంగం ముందుకు వెళ్ళలేక చర్యలు తీసుకోలేక నలిగిపోతుంది. సొసైటీ అక్రమాల్లో ప్రధానమైన కెసి కెనాల్ చానల్ ఆక్రమణపై సర్వే శాఖ, రెవెన్యూ, కెసి కెనాల్, మున్సిపల్ యంత్రాంగాలు సంయుక్తంగా సర్వే చేసి నివేదికను కెసి కెనాల్ అధికారులు కలెక్టర్ కార్యాలయానికి సమర్పించారు. మరో అంశమైన ఇండోర్ స్టేడియం ఆక్రమణ ఫిర్యాదుపై మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రణాళికా విభాగం, సర్వే శాఖలు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదికను రూపొందించి కమిషనరు అందజేశారు. ఇక పోతే బాధితుల ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసులను నమోదు చేసిన పోలీసులు దర్యా పును కొనసాగిస్తూనే ఉన్నారు. సొసైటీ కమిటిలో తలెత్తిన విభేదాలు టీ కప్పులో తుఫాన్ గా మారిపోయాయి. సొసైటి సభ్యుల మధ్య సయోధ్య కుదిరినట్లుగా కనిపిస్తుంది. పద్మా వతినగర్ సొసైటి అక్రమాలపై చర్యలు నెమ్మదించడానికి అధికార పక్షంతోనా అధికార యంత్రాంగంతోనో కుదిరిన డీల్ గా ప్రచారం సాగుతుంది. తాజాగా అధికార పార్టీ ముఖ్య నేత ఒకరు అన్నదమ్ముల మధ్య రాజీ కుదిర్చేందుకు రెండుసార్లు జరిపిన చర్చలు విఫలమైనట్లు తెలుస్తోంది. అధికార యంత్రాంగంపై రాజకీయ ఒత్తిళ్ళతో అక్రమాలపై చర్యలు అటకెక్కడం ఖాయంగా కనిపిస్తుంది. మరి ఉన్నతాధికారులు నివేదికలపై ఎలాంటి ముగింపు ఇస్తారో వేచి చూద్దాం!



# పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరీ చరిత ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 26: ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు పాణ్యం టీడీపీ నియోజకవర్గం బాబు తో నే మేము. మేము సైతం అనే రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమం కూ ముఖ్య అతిధులు గా హాజరై రాష్ట్రము లో జోరుగుతున్నా విషయాలు గురించి పాణ్యం నియోజకవర్గం ఇంచార్జి ఇంచార్జి గౌరు చరితరెడ్డి , మరియు గౌరు వెంకటరెడ్డి ముఖ్య అతిధులు గా వచ్చియినారు. గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ కింద గవర్నర్ అనుమతి తీసుకోకుండా స్కిల్ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ చంద్రబాబు సుప్రీంకోర్టులో శనివారం పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్ ను కొట్టేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ.... సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తనని అరెస్టు చేసినట్లు పిటిషన్ లో తెలిపారు. వాస్తవాలను హైకోర్టు వక్రీకరించిందని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా వేల మందికి శిక్షణ ఇచ్చామని నైపుణ్యాభివృద్ధి శిక్షకులు చెబుతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఆంధ్ర లయోల కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కానూరులోని వీఆర్ సిద్ధార్థ కళాశాల, నూజివీడులోని ట్రిపుల్ ఐటిలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో వేల మంది విద్యార్థులు శిక్షణ పొందారు. ఆంధ్ర లయోలా కాలేజీలో దాదాపు 8 వేలమందికి శిక్షణ ఇచ్చామంటున్నారు కళాశాల నైపుణ్యాభివృద్ధి విభాగ అధ్యాపకుడుసుడిగాలి పర్యటనకు బ్రహ్మణి రెడీ అవుతోందా ..? ఇచ్ఛాపురం నుంచే శంఖారావం పూరించనుందా ..?? ఎన్నికల సమయంలో చంద్రబాబు , లోకేష్ పై కేసులుతో వాళ్ళను బయట తిరగనీయకుండా చెయ్యాలన్న కుట్ర జరుగుతొందన్న అనుమానంతో బ్రహ్మణి ఎన్నికల ప్రచారానికి రెడీ అయింది.. పర్యటన రూట్ మ్యాప్ సిద్ధం అవుతొందని చెబుతున్నారు..అన్ని గౌరు చరితరెడ్డి మాట్లాడటం జొరిగినది . ఈ కార్యక్రమం లో పాణ్యం మండలం అధ్యక్షులు గణపం జయరామిరెడ్డి, మరియు లాయర్ బాబు మిల్టరి సుబ్బారెడ్డి, రమణ మూర్తిగజ్జల సుబ్బయ్య బోయ రామకృష్ణ. గోవిందా నాయుడు శేకర్ నాయడు రవి బుగణిపల్లె చంద్ర పాణ్యం. కల్లూరు రామాంజినేయాలు కల్లూరు మండలం కల్లూరు అర్బన్ ఓర్వకల్ పాణ్యం గడివేముల మండలం వాల్మీకి నాయకులు పాల్గొన్నారు. ఇల్లూరి భూపాల్ రంగా రమేష్. కౌలూరు భాస్కర్ రెడ్డి. భూపానపాడు సునీల్.అళుృమూరు గోవిందరెడ్డి గడివేముల టీడీపీ మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి. మరియు ఓర్వకల్ టీడీపీ మండలం అధ్యక్షులు. పాణ్యం మండలం టీడీపీ వాల్మీకు నాయకులు. మళ్ళీ గౌడ్.పెద్ద ఎత్తున్న కార్యకర్తలు నాయకులు పాలొగొన్నారు.



# నారా లోకేష్ పై సిఐడి కేసు.

అమరావతి ప్రాంతంలో టీడీపీ నేతల ఆధీనంలో ఉన్న భూముల విలువను పెంచేందుకు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అసలు డిజైన్‌ను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్పులు చేశారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గత ఏడాది అవినీతి నిరోధకచట్టంలోని పలు సెక్షన్ల కింద సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేశ్, లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్, ఆర్కే హౌసింగ్ లిమిటెడ్?కు చెందిన అంజనీ కుమార్, హెరిటేజ్ ఫుడ్స్, రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్?తో పాటు పలువురిని ఎఫ్ఐఆర్?లో చేర్చింది.

అయితే.. ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి నారా లోకేష్ లబ్ధి పొందాలని ప్రయత్నించారని ఏపీ సీఐడీ అభియోగాలు నమోదు చేసింది. ఈ మేరకు మెమోలో ఏ14గా లోకేష్ పేరును మెన్షన్ చేసింది. అంతకు ముందు క్విడ్ ప్రోకో కింద లింగమనేని కుటుంబానికి భారీగా ప్రయోజనం కల్పించారనే ఆరోపణలు లోకేష్‌పై ఉన్నాయి. ఇప్పటికే స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసుతో పాటు ఫైబర్ నెట్ కేసులోనూ లోకేష్ నిందితుడిగా ఉన్నారు. కాగా.. ప్రస్తుతం నారా లోకేష్ ఢిల్లీలో ఉన్నారు. తన తండ్రి చంద్రబాబును బెయిల్‌పై బయటకు రప్పించేందుకు తరచూ న్యాయవాదులతో టచ్‌లో ఉంటూ వస్తున్నారు.

## ఫైనాన్స్ దారుల వత్తిడితో దళిత యువకుడు బలి?

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 26: మహానంది మండలం నందిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే దళిత యువకుడు ఒక ఫైనాన్స్ కంపిని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. అయితే కొందరు రాజకీయ నాయకులు పోలీసు లతో రాజీ కుదిర్చే విదంగా మంతానాలు జరుపుతున్నట్లు సమాచారాం.సోదరుడు తీసుకున్న అప్పును చెల్లిస్తూ కొంత బాకీ ఉండటంతో ఫైనాన్స్ కంపినికి చెందిన వారు తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేయడంతో అవమానం భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం మృతుని భార్య మూడు నెలల గర్భవతిగా ఉన్నట్లు తెలిసింది. గత కొన్నిరోజుల నుండి తీవ్రంగా వత్తిడి చేయడం తోనే ఆత్మహత్యకు పాల్పడిన ట్లు తెలుస్తుంది. దీనిపై దళిత సంగాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు న్యాయ పోరాటం చేయటానికా సిద్ధంగా ఉన్నామని దళిత సంఘాలు తెలుపుతున్నాయి.



# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పకడ్బందీగా నిర్వహించండి.

## -ప్రయోగాత్మక జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 26:
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన వైద్య చికిత్స అందించడమే ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలం చాబోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైలట్ ప్రాజెక్ట్ కింద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. స్టేట్ నోడల్ అధికారి రామనాథం, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. జఫ్రుళ్ల, ఎంపిడిఓ సుగుణశ్రీ, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి నిర్మల, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి నిర్వహించే జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రయోగాత్మకంగా నిర్వహించిన వైద్య శిబిరంలో గుర్తించిన లోటుపాట్లను సరిచేసుకొని వైద్య సేవలు అందించిందేకు వీలుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈనెల 15 నుండి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి స్థానిక వైద్య సిబ్బందికి అందజేశారని... ఈ మేరకు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో సంబంధిత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య సమస్యలున్న వారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు టోకెన్ నంబర్లు ఇస్తారన్నారు. రోగులకు ఎవరికైనా పెద్ద చికిత్సలు అవసరమైతే ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెట్వర్క్, ఏరియా ఆసుపత్రులకు రెఫర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత వైద్య పరీక్షలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేయాలన్నారు.

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో 30 రోజుల పాటు నిర్వహించే జగనన్న సురక్ష క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొనేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ నెల 30వ తేదీ నుండి గ్రామాల్లోని వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌తో పాటు, పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. వైద్య శిబిరాల్లో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు 162 రకాల మందులు, 18 రకాల శస్త్రచికిత్సల కిట్లు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు తదితరాలను అందుబాటులో వుంచుకోవాలన్నారు. ప్రయోగాత్మక నిర్వహించిన వైద్య శిబిరంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని సవరించుకుని, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఈ నెల 30 నుండి సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

# విద్యారంగ - నిరుద్యోగ సమస్యలు పరిష్కారించాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 26:
విద్యారంగా నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ప్రతి సమస్య నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని దాదాపు 600 మంది విద్యార్థులు నిరుద్యోగులుతో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు ముట్టడించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డక్క కుమార్,నిరంజన్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు శేఖర్,లక్ష్మణులు డివైఎఫ్ఐ నంద్యాల కార్యదర్శి శివ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నెల 21వ తారీకు నుంచి ఈనెల 1వ తేదీ వరకు జిల్లాలోని 29 మండలాలు తిరిగి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. కొత్తగా ఏర్పాటైన నంద్యాల జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి, జిల్లాలో ఒక్క మహిళా డిగ్రీ కళాశాలలో కూడా లేకపోవడంతో విద్యార్థినీలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని మహిళా డిగ్రీ కళాశాల ఉన్న ప్రైవేట్ మహిళా డిగ్రీ కళాశాలు ఉండటం ద్వారా మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఎలాంటి అనుమతి లేకుండా హాస్టల్లో నడుపుతున్నారని వెంటనే నంద్యాల జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఒక మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పట్టించుకునే నాధుడే లేరని నేటి ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని, రెగ్యులర్ వార్డెన్ ఏర్పాటు చేసి వంట మనిషి,వాచ్మెన్, టుటర్లను ప్రభుత్వం నియమించాలని కోరారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,కాళిగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి. మెగా డీఎస్సీ ఏర్పాటు చేయాలి %౦ఱ% ఈవెంట్స్ మెయిన్స్ పరీక్షకు మధ్య మూడు నెలలు గడువు ఇవ్వాలి అని డిమాండ్స్ చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్దమౌతాం సీఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మధు కిరణ్,అశోక్,ప్రతాప్,మహేష్,మధు,జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 26:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, డ్యూటీ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలు మొదలైన వాటిని పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్ అన్ని ఎప్పటికప్పుడు అప్డేట్(నవీకరణలు) ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే రెగ్యులర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించి వాటి పూర్తిస్థాయి నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.రౌడీ షీటర్ల పైన అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారి పైన ప్రత్యేకంగా ఉంచాలని, ముఖ్యమైన కేసులకు సంబంధించి ట్రైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా కేసుల పురోగతిని పరిశీలించి నిందితులకు సాక్షదారాలతో శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్టేషన్ కి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, వారికి సేవలందించాలని తెలియజేశారు.

విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ మోటార్ వెహికల్ చట్టాన్ని అమలు చేయడం , అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయడం జరుగుతుందని,ప్రజలకు రోడ్డు ప్రమాదాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలని, సాయంత్రం స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని సామాన్యుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతగా కృషి చేయాలిని పోలీస్ స్పందన ,జగనన్నకు చెబుదాం మరియు స్టేషన్ కు వచ్చే పిటిషన్లు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పోలీసులు వ్యవహరించాలని, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు.

నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల టౌన్ డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డి ఎస్పీ సీసీ నాగరాజు పాల్గొన్నారు.



# ఈనెల 27న బనగానపల్లిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 26:-
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీ బనగానపల్లిలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బనగానపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# విధులకు డుమ్మాకొడుతున్న గ్రామ సచివాలయఉద్యోగులు.

## -పట్టించుకోని ఉన్నతాధికారులు.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు సెప్టెంబర్ 26
రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం స్థాపించడానికి వాలంటరీ వ్యవస్థను గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలను గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు నీరుగారుస్తూ నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం పరిధిలోని కృష్ణాపురం గ్రామ సచివాలయానికి సరైన వేళలకు ఉద్యోగస్తులు డ్యూటీకి హాజరుకాకుండా విధులకు డుమ్మా కొడుతున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

# గాజులపల్లెలో ఇంటింటికి జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 26:
ప్రజాల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం మహానంది మండలంలో చురుగ్గా సాగుతోంది.మంగళవారం గాజులపల్లె గ్రామంలో ఏఎన్ఎం లు దుర్గాదేవి,సుధారాణి ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రతి కుటుంబంలో వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత యాప్లో వివరాలు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక వసూళ్లకు పాల్పడుతున్న ఆధార్ సెంటర్

## అధికారులు చర్యలు తీసుకోవాలి

(కంగ్టి సెప్టెంబర్ 26)
కంగ్టి మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్ యజమానుడు అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 100రూపాయలు ఉన్న ఆధార్ అప్డేట్ కు 200 వసూలు చేస్తున్నారని ఒకేసారి 200 వందలు రూపాయలు వసూలు చేయడం ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆధర్ అప్డేట్ కు 200 తీసుకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు స్పందించి ఆధార్ సెంటర్ పై నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వజ్జపల్లి గ్రామంలో ఘనంగా గణేష్ శోభయాత్ర

సదాశివనగర్
సదాశివనగర్ మండలంలోని వజ్జే పల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణేష్ శోభయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివకుమార్, సంతోష్ రావు, కుమ్మరి సంతోష్ ,సోమరి సంతోష్ రావు ,రమేష్, ప్రశాంత్, సాయి కృష్ణ, అనిల్, లక్ష్మణరావు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# భూమా ఆధ్వర్యంలో 14వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు.

**-14 రోజు దీక్షలో కూర్చున్న ఉప్పరి సంఘం నాయకులు. -దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 26: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో ""బాబు తో నేను" బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కొసం మేము సైతం అంటూ 14 వ రోజు నంద్యాల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష లో "సగర ఉప్పర "సంఘం నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నరు.దీక్షకు సంగిభావం తెలిపిన మాజీ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్ గారు.

14 వ రోజు దీక్షను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ

రాజకీయ కుట్రతోనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారని, నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో విఫలమైందని, వచ్చే ఎన్నికలలో ఓటమి తధ్యమని భావించి కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ఘనవిజయం సాధిస్తుందని భూమా బ్రహ్మానంద రెడ్డి అన్నారు.ఈరోజు ధీక్షలో కూర్చున్న ఉప్పరి సంఘం వారికి ధన్యవాదాలు తెలియజేసారు.

14 వ రోజు ధీక్షలో కూర్చున్న వారు నంద్యాల జిల్లా బీసీ సగర ఉప్పర సాధికారత కమిటీ అధ్యక్షుడు ఉప్పరి సురేష్ కుమార్,బి సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిలకల చిన్నయ్య,బి సి సాధికార కమిటీ మెంబెర్స్ బోయిని శివ కాంత్,అయ్యలూరు బాలయ్య,బాల రాజు,ఇమ్మడి శ్రీనివాసులు,ఎం



విచెన్న కేశవ,మొరార్జీ,హరికిరన్,నాగేంద్ర,గిరిష్ బాబు,టైలర్ సుబ్బయ్య,డిష్ బాలక్రిష్ణ, గోపాల్,రాధ క్రిష్ణ,వెంకటేసులు,మణికంఠ,ప్రసాద్,సంజీవ రాయుడు తదితరులు మరియు ఉప్పరి సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధీక్షలో పాల్గొన్నారు.

అనంతరం దీక్షలో పాల్గొన్న నాయకులకు భూమా బ్రహ్మానంద రెడ్డి గారు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు




# ఎన్నికలకు సిద్ధమవుతున్న సీఎం జగన్.

గడపగడపకూ కార్యక్రమంలో పార్టీపట్ల, ప్రభుత్వం పట్ల సానుకూల స్పందన చూశామన్న సీఎం%ౌ%ఇదే ఆత్మవిశ్వాసం,ఇదే ధైర్మం,ఇదే ముందస్తు ప్రణాళికతో అందరూ అడుగులు ముందుకేయాలని సూచించారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు నెరుపుతూ ఉండడం ముఖ్యమైన విషయంకాగా,ఆర్గనైజేషన్,ప్లానింగ్,వ్యూహాలు మరొక ముఖ్యమైన విషయం అన్నారు%ౌ%అసెంబ్లీ నియోజకవర్గాల్లో విభేదాలు లేకుండా చూసుకోవాలని.. విభేదాలను పరిష్కరించుకోవాలని నేతలకు సూచించారు.

వచ్చే 6 నెలల్లో వీటిపై ఎక్కువ దృష్టిపెట్టాలని సూచించారు. జగనన్న ఆరోగ్యసురక్ష, ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి? పేరుతో కొత్తగా ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలపై రెండు నెలల పాటు ప్రచారం చేసేలా కార్యాచరణ రూపొందించారు వైసీపీ అధినేత జగన్. పార్టీ నేతలతో సమావేశంలో రెండు కొత్త కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. వై ఏపీ నీడ్స్ జగన్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లేలా రూపకల్పన చేసారు. వచ్చే రెండు నెలలకు పార్టీ,ప్రభుత్వం తరపున కార్యక్రమాలు చేపట్టనున్నారు. దీనికి సంబంధించి నేతలకు స్వయంగా సీఎం జగన్ వివరించారు. గతంలో చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై మంచి అభిప్రాయం వచ్చిందన్న ముఖ్యమంత్రి.. దాదాపు 98 లక్షల సర్టిఫికెట్లు ఇచ్చామని చెప్పారు. అలాగే అర్హులైనవారికి అవసరమైన ధృవపత్రాలను జారీచేశామన్నారు. జగనన్న సురక్ష మాదిరిగానే జగనన్న ఆరోగ్య సురక్ష చేపడుతున్నట్లు సీఎం చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య పరంగా ప్రతి ఇంటినీ జల్లెడపడతామన్నారు. ఉచితంగా మందులు,పరీక్షలు చేయడంతో పాటు.. సమస్యలు గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు.

వ్యాధి నయం అయ్యేంతవరకూ విలేజ్ క్లినిక్,ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తామన్నారు. ఇందులో ప్రజా ప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు. మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు సీఎం. మొదటి దశలో వాలంటీర్లు,గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి,ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారని అన్నారు. రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు, ఆశావర్కర్లు ప్రతి ఇంటికీ వెళ్లి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పిస్తారన్నారు. మూడో దశలో వాలంటీర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు క్యాంపు ఏర్పాటు, తేదీ, వివరాలు తెలియజేస్తారన్నారు. నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేయడం. ఐదో దశలో అనారోగ్యంతో ఉన్నవారిని గుర్తించి వారికి నయం అయ్యేంతవరకూ చేయూతనిస్తారని చెప్పారు. ఇక వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

అక్టోబర్,నవంబర్ లో రెండు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ముందస్తు ఎన్నికలు,టిక్కెట్లపై క్లారిటీ

ముందస్తు ఎన్నికలు ఉండవని మరోసారి నేతలకు సీఎం జగన్ స్పష్టం చేశారు. ఆరు నెలల పాటు ఎన్నికల కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. పార్టీ పరంగా చేస్తున్న సర్వేలు కూడా తుది దశలోకి వస్తున్నాయనన్నారు. ఎంత ఎక్కువ ప్రజల్లో ఉంటే.. అంత మంచి ఫలితాలు మీ పట్ల వస్తాయని నేతలతో అన్నారు. ఎక్కువగా ప్రజల్లో మమేకమై ఉండాలని అన్నారు. చాలామందికి టిక్కెట్లు రావొచ్చు, మరికొంతమందికి ఇవ్వలేకపోవచ్చని స్పష్టత ఇచ్చారు. ప్రజల్లో.. ఎవరికి ఇస్తే కరెక్టు అనే ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకోవచ్చని అన్నారు. టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన..ఆ వ్యక్తి మన మనిషి కాకుండా పోతాడా అన్నారు. టిక్కెట్లు ఇచ్చే విషయంలో ప్రతి ఒక్కరూ నేను తీసుకునే నిర్ణయాలను పెద్ద మనసుతో స్వాగతించాలని కోరారు. టిక్కెట్లు ఇవ్వని పక్షంలో మరొకటి ఇస్తామన్నారు. లీడర్ మీద,పార్టీ మీద నమ్మకముంచాలని అన్నారు

# 175 అసెంబ్లీ స్థానాల్లో గెలుపు సాధ్యమే.. సీఎం జగన్

క్షేత్రస్థాయిలో మనం అంత బలంగా ఉన్నాం కాబట్టే.. ప్రతిపక్షాలు ఒంటరిగా పోటీచేయలేక, భయపడి పొత్తులకు వెళ్తున్నాయి.

గడపగడపకూ కార్యక్రమంలో మన పార్టీపట్ల, ప్రభుత్వం పట్ల సానుకూల స్పందనను మీరంతా కళ్లారా చూశారు. ప్రతి ఇంటికీ మీరు వెళ్లినప్పుడు, మీరు ఇచ్చిన లేఖను ఆ అక్కచెల్లెమ్మలకు ఇచ్చినప్పుడు వాళ్లలో వచ్చిన స్పందనను మీరు చూశారు.

ఇదే ఆత్మవిశ్వాసం, ఇదే ధైర్యం, ఇదే ముందు చూపు, ముందస్తు ప్రణాళికతో అందరూ అడుగులు ముందుకేయాలి. అందుకనే ఇంతకు ముందు చేసిందంతా ఒక ఎత్తు, ఈ ఆరునెలల్లో మనం చేయబోయేది మరొక ఎత్తు.

ప్రజలతో నిరంతరం సంబంధాలు నెరుపుతూ, వారితో మమేకమై ఉండడం ఒక ముఖ్యమైన విషయం కాగా, ఆర్గనైజేషన్, ప్లానింగ్, వ్యూహాలు మరొక ముఖ్యమైన విషయం. వీటికి సంబంధించిన ప్రతి అడుగు రాబోయే రోజుల్లో వేయాలి. రాబోయే రోజుల్లో ఇంకా పరిశీలకులు, ప్రాంతీయ సమన్వయకర్తలు క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ప్రతి నియోజకర్గంలో విభేదాలు లేకుండా చూసుకోవడం అన్నది చాలా ముఖ్యమైన అంశం. గ్రామ, మండల స్థాయిలో ఉన్న నాయకులకు ఎలాంటి విభేదాలున్నా.. వాటిన్నింటినీ పరిష్కరించుకుని, వారిని సరిదిద్దుకుని అడుగులు వేయించాలి. వచ్చే 6 నెలల్లో వీటిపై దృష్టి పెట్టాలి.

మరో విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలి. మనం అంతా ఒక కుటుంబంలో సభ్యులమే. చాలామందికి తిరిగి టిక్కెట్లు రావొచ్చు, కొంతమందికి ఇవ్వలేకపోవచ్చు. ప్రజల్లో మీరు ఉన్న పరిస్థితులను బట్టి, మనం తీసుకున్న అడుగులు బట్టి, ఏది కరెక్ట్, ఎవరికి ఇస్తే కరెక్టు అనే ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకోవచ్చు. కానీ అందరికీ చెప్పేది ఒక్కటే... టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన.. ఆ మనిషి నా మనిషి కాకుండా పోతాడు అని అనుకోవద్దు. టిక్కట్ ఇస్తే అది ఒక బాధ్యత. టిక్కెట్ రాకపోయినా మీరు నా వాళ్లు కాకుండా పోరు. టిక్కెట్ వచ్చినా, రాకున్నా మీరు ఎప్పటికీ నా వాళ్లు గానే ఉంటారు. అది కచ్చితంగా గుర్తుపెట్టుకొండి.

ఇంతకముందే చెప్పాను. జుట్టు ఉంటే.. ముడేసుకోవచ్చు. కచ్చితంగా టిక్కెట్లు ఇచ్చే విషయంలో నేను తీసుకొబోయే నిర్ణయాలను ప్రతి ఒక్కరూ పెద్ద మనసుతో సహకరించే కార్యక్రమం జరగాలి. టిక్కెట్లు ఇవ్వని పక్షంలో మరొకటి ఇస్తాం.

లీడర్ మీద, పార్టీ మీద నమ్మకం ఉంచాలి. అప్పుడు అడుగులు కరెక్ట్‌గా పడతాయి.

సర్వేలు కూడా దాదాపు తుది దశలోకి వస్తున్నాయి. చివరి దశ సర్వేలు కూడా జరుగుతుంటాయి. రానున్న రెండు నెలలు అందరూ ఎంత ఎక్కువ ప్రజల్లో ఉంటే.. అంత మంచి ఫలితాలు మీ పట్ల వస్తాయి. అందుకనే ప్రజల్లో మమేకమై ఉండండి.

వచ్చే 2 నెలలకు సంబంధించి చేపట్టే కార్యక్రమాలను మీకు తెలియజేస్తున్నాను. రెండు మేజర్ కార్యక్రమాలు చేపడుతున్నాం.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, అలాగే వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నాం. వచ్చే 2 నెలల్లో ఈ రెండు కార్యక్రమాలు చేయబోతున్నాం.

గతంలో మనం చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం చాలా పాజిటివ్ నిచ్చింది. దాదాపు 98 లక్షల సర్టిఫికెట్లు ఇచ్చాం. లబ్ధిదారులందరినీ జల్లెడ పట్టి.. వారిందరికీ సహాయ, సహకారాలు అందిస్తూ మంచి చేయగలిగాం. అర్హులైనవారికి అవసరమైన ధృవపత్రాలను జారీచేశాం.

దీనిలాగే ఆరోగ్య సురక్ష చేపడుతున్నాం. ఆరోగ్య పరంగా ప్రతి ఇంటినీ జల్లెడపడతాం. ప్రతి ఇంట్లోనూ ఉచితంగా ఉచితంగా మందులు, పరీక్షలు చేస్తాం. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తాం. నయం అయ్యేంతవరకూ విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తాం. ఇది కూడా మరొక విప్లవాత్మకమైన కార్యక్రమం.

ఇందులో ప్రజా ప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తాం.

మొత్తం 5 దశల్లో జగనన్న సురక్షకార్యక్రమం జరుగుతుంది.

మొదటి దశలో వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి, ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు.

రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు, ఆశావర్కర్లు ప్రతి ఇంటికీ పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీని ఎలా ఉపయోగించుకోవాలి అన్నదానిపై కూడా అవగాహన కల్పిస్తారు.

మూడో దశలో వాలంటీర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు క్యాంపు ఏర్పాటు, తేదీ, వివరాలు తెలియజేస్తారు. క్యాంపు కన్నా మూడు రోజులు ముందు ఈ కార్యక్రమం జరుగుతుంది.

నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేస్తారు. దీని తర్వాత ఐదో దశలో అనారోగ్యంతో ఉన్నవారిని గుర్తించి వారికి నయం అయ్యేంతవరకూ చేయూత నిస్తారు. ఇప్పటికే కార్యక్రమం మొదలయ్యింది. పూర్తిస్థాయి అవగాహనకోసం ఈ వర్క్‌షాపు ఏర్పాటు చేశాం. ఈ రెండు కార్యక్రమాల్లో కేడర్‌ను, గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులను, వాలంటీర్లను ఇన్వాల్వ్ చేస్తున్నాం. కాబట్టి ఈ కార్యక్రమం గురించి మీకు పూర్తి అవగాహన ఉండాలి. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలి.

అలాగే నవంబర్ చివరి నాటికి గడప గడపకూ కార్యక్రమాన్ని పూర్తిచేయాలి. ఆ తర్వాత మిగిలిన కార్యక్రమాల్లో మమేకం కావాల్సి ఉంటుంది.

ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి అన్న కార్యక్రమంలో నాలుగేళ్లకు పైగా ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధిని చాలా స్పష్టంగా చూపిస్తాం.

## చాకలి ఐలమ్మ 128 జయంతి



కంగ్టి ె సెప్టెంబర్ 26), తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర నారి చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మ128 జయంతి,ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో, సీఐ జె, హనుమంతు,తహసిల్దార్,విష్ణు సాగర్ ఎంపీపీ వెంకట్ పాటిల్ ,పంచాయతీ సెక్రటరీ,సర్పంచ్ సుగుణ గంగాధర్, శీను,మనోజ్ పాటిల్, అలుగుల స్థాయిలు, మైపతి గాజులపాడు సంతు, నరసింహులు, చాకలి చిత్రం,తదితరులు పాల్గొన్నారు.